www.aakshitha.com

People's voice


# అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

తెలంగాణ దిక్సూచి

ఆదివారం | 19 | జూలై | 2026 | పేజీలు: 08



## ఓటు చోరికి తావివ్వొద్దు

**ఓటు ప్రతి పౌరుడి ఆయుధం**

**ఎక్సైజ్, సంస్కృతిక మంత్రి జూపల్లి**

**నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఇంచార్జ్ సిద్దేశ్వర్**

**సర్ ప్రక్రియ నమోదులో బిఎల్‌ఏలు బాధ్యతగా నేర్చుకోవాలి**

**వనపర్తి డిసిసి చీఫ్ శివసేన రెడ్డి**

2



# ఉన్న స్థితి నుంచి ఉన్నత స్థితికి

**సర్కార్ బడుల్లో అత్యుత్తమ చదువు**



**చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి**

**రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలు, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి మహ్మద్ అజహరుద్దీన్**

**రంగారెడ్డి, అక్షిత బ్యూరో :** రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలను దేశంలోనే అత్యుత్తమ విద్యా సంస్థలుగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో తెలంగాణ ప్రభుత్వం ముందుకు సాగుతోందని రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలు, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి మహ్మద్ అజహరుద్దీన్ తెలిపారు. శనివారం రంగారెడ్డి జిల్లా మంచాల్ మండలం ఆరుట్ల లోని తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను మంత్రి సందర్శించి పాఠశాలలోని విద్యా, క్రీడా, మౌలిక వసతులను ..మిగతా 2లో

## కష్టపడితే సక్సెస్ సొంతం

**సర్కార్ బడుల్లో గొప్ప విజయాలు**

**సంపాదనలో కొంత భాగాన్ని సమాజానికి వెచ్చించాలి**

**చేగుంటలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు కృషి**

**మంత్రి డా. జి.వివేక్ వెంకటస్వామి**




**మెదక్, అక్షిత బ్యూరో :** ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు పెద్ద లక్ష్యాలు నిర్దేశించుకుని క్రమశిక్షణతో కష్టపడితే దేశంలోనే అత్యున్నత స్థానాలను చేరుకోవచ్చని శక్తి కార్మిక, ఉపాధి, శిక్షణ, ఫ్యాక్టరీలు మరియు గనుల శాఖ మంత్రి డాక్టర్ వివేక్ వెంకటస్వామి అన్నారు. మెదక్ జిల్లా చేగుంట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం సేఫ్టీ స్కూల్ కిట్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమం లో మంత్రి పాల్గొని విద్యార్థులకు ఉచిత స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇప్పుడు బ్లాక్‌బోర్డు మాత్రమే కాదు, ప్రపంచాన్ని చూసే అవకాశాలు ఉన్నాయని మంత్రి పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు కష్టపడి చదివి ఐఐటీలు, మెడికల్, ఇంజినీరింగ్ వంటి ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థల్లో సీట్లు సాధిస్తున్నారని చెప్పారు. చేగుంట పాఠశాల నుంచే ఇద్దరు విద్యార్థులు ఐఐటీలో ప్రవేశం పొందడం ఉపాధ్యాయుల నిబద్ధతకు నిదర్శనమని కొనియాడారు. ప్రతి విద్యార్థి జీవితంలో ఒక స్పష్టమైన లక్ష్యం ..మిగతా 2లో

## ప్రతి నీటిబొట్టుని ఒడిసి పట్టేద్దాం

**భూగర్భ జలాలను రక్షించుకోవాలి**

**నీటి పొదుపు అవసరం**

**చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్ నాయక్**

**చౌటుప్పల్ /అక్షిత న్యూస్:** భూగర్భ జలాలను రక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, రాబోయే రోజుల్లో నీటిని చాలా పొదుపుగా వాడుకోవాలని చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర నాయక్ పిలుపు నిచ్చారు. శనివారం చౌటుప్పల్ ..మిగతా 2లో



## పేదల దరికి ప్రగతి ఫలాలు

**పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ**

**మంచిర్యాల, అక్షిత ప్రతినిధి :** ప్రజా సంక్షేమ కార్య క్రమాలతో ముందుకు వెళ్తామని, ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు తీసుకుంటామని పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ అన్నారు. శనివారం జిల్లాలోని దండేపల్లి మండలం గూడెం గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు విశాఖ చారిటబుల్ ట్రస్ట్ తరఫున మంజూరు చేసిన స్కూల్ బ్యాగులను జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ..మిగతా 2లో



## ప్రతి నీటిబొట్టుని ఒడిసి పట్టేద్దాం



**మొదటి పేజీ తరువాయి...**

పురపాలక సంఘం ఆధ్వర్యంలో 'జాతీయ జల మిషన్ కార్యక్రమంలో భాగంగా స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థులతో జల ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ఎల్ నినో ప్రభావం వల్ల వర్షభావ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందని ప్రజలు జాగ్రత్తగా ఉండి నీటిని వృథా చేయకుండా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వాన నీటిని సంరక్షించుకోవడం ద్వారా భూగర్భ జల మట్టాలను పెంచుకోవచ్చని పేర్కొన్నారు. ప్రతి బొట్టును ఒడిసిపట్టి భూమిలోకి ఇంకేలా చూడాలన్నారు. యువత పాత్ర పర్యావరణ పరిరక్షణలో అగ్రభాగంలో నిలవాలని జల సంరక్షణలో విద్యార్థులు అధిక సంఖ్యలో భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ కృష్ణారెడ్డి, లెక్చరర్ల బృందం,మున్సిపల్ అధికారులు రేణు కుమార్, పవన్ కుమార్, శ్రీనాథ్,ఉపేందర్ ,రమాదేవి, మున్సిపల్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## కష్టపడితే సక్సెస్ సొంతం



**మొదటి పేజీ తరువాయి...**


ఉండాలని, డాక్టర్, ఐఏఎస్, ఇంజనీర్ లేదా ఇతర ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధన కోసం కృషి చేయాలని సూచించారు. విజయవంతమైన వ్యక్తుల్లో కనిపించే ప్రధాన లక్షణం క్రమశిక్షణేనని, చదువుతో పాటు కష్టపడి పనిచేసే అలవాటు పెంపొందించుకోవాలని విద్యార్థులకు సూచించారు. ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని తెలిపారు. విద్యార్థులకు మెరుగైన తరగతి గదులు, మరుగుదొడ్లు, ఇతర సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం, కార్పొరేట్ సామాజిక బాధ్యత సిఎస్ ఆర్ నిధులు, స్వచ్ఛంద సంస్థలు కలిసి పనిచేయడం అభినందనీయమన్నారు. విద్యాభివృద్ధికి సేవలందిస్తున్న సంకల్ప్ సంస్థను మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. ఇప్పటివరకు వేలాది మంది విద్యార్థులకు చదువుకునేందుకు సహాయం అందించడంతో పాటు, ఉన్నత విద్య కొనసాగించాలనుకునే విద్యార్థులకు అండగా నిలుస్తామని ప్రకటించడం గొప్ప సామాజిక బాధ్యతగా అభివర్ణించారు. తన తండ్రి వెంకటస్వామి స్ఫూర్తితోనే సమాజానికి తిరిగి ఇవ్వాలనే భావన అలవడిందని మంత్రి తెలిపారు. వ్యాపారంలో విజయం సాధించిన తర్వాత పెద్దపల్లి పార్లమెంట్ నియోజకర్గ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఫర్నిచర్, ఇతర మౌలిక వసతులు కల్పించడం ప్రారంభించానని చెప్పారు. సంపాదనలో కొంత భాగాన్ని సమాజానికి వెచ్చించడం దాతృత్వం కాదని, అది ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. విద్యతో పాటు నైపుణ్యాభివృద్ధి కూడా నేటి కాలంలో అత్యంత కీలకమని మంత్రి పేర్కొన్నారు. కృత్రిమ మేధ విస్తరిస్తున్న నేపథ్యంలో సంప్రదాయ ఉద్యోగాల్లో మార్పులు వస్తున్నాయని, అందుకే రాష్ట్ర ప్రభుత్వం అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా యువతకు ఆధునిక నైపుణ్య శిక్షణ అందిస్తోందన్నారు. టామ్కో ద్వారా విదేశీ భాషా శిక్షణతో పాటు దేశీయ, అంతర్జాతీయ ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు.

చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు కూడా విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి దోహదపడతాయని మంత్రి పేర్కొన్నారు. విద్యార్థులు చదువులో రాణించడమే కాకుండా తల్లిదండ్రులను గౌరవిస్తూ మంచి విలువలతో ఎదగాలని సూచించారు. చేగుంట ప్రాంత ప్రజల చిరకాల కోరిక అయిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, డిగ్రీ కళాశాల మంజూరుకు కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఇంటర్మీడియట్ కళాశాల ప్రిన్సిపాల్, సేఫ్టీ మేనేజింగ్ డైరెక్టర్, సంకల్ప్ సంస్థ ప్రతినిధులు, దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, చేగుంట సర్పంచ్, ఉపసర్పంచ్, మార్కెట్ కమిటీ చైర్మన్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఉన్న స్థితి నుంచి ఉన్నత స్థితికి

**మొదటి పేజీ తరువాయి...**

పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో ఆత్మీయంగా మమేకమై ప్లేగ్రౌండ్‌లో కాసేపు క్రికెట్ ఆడారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, విద్యార్థుల మధ్య ఉండటం ఎంతో ఆనందంగా ఉందని, ఆధునిక సౌకర్యాలతో కూడిన ఈ పాఠశాలను చూసి సంతోషంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవతో ప్రభుత్వ పాఠశాలల్లో అత్యాధునిక విద్యా వాతావరణం, డిజిటల్ తరగతి గదులు, ప్రయోగశాలలు, గ్రంథాలయాలు, విశాలమైన క్రీడా మైదానాలు, బాస్కెట్‌బాల్, వాలీబాల్, క్రికెట్ తదితర క్రీడా సదుపాయాలు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. తమ చిన్నతనంలో ఇలాంటి సౌకర్యాలు లేకపోయినా కష్టపడి చదివి ఎదిగామని, ప్రస్తుతం విద్యార్థులకు లభిస్తున్న అవకాశాలను పూర్తిగా సద్వినియోగం చేసుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. విజయం సాధించాలంటే కష్టపడి పనిచేయడం, క్రమశిక్షణ, పట్టుదల, అంకితభావం అవసరమని పేర్కొన్నారు. ఉపాధ్యాయులను గౌరవించాలని, తల్లిదండ్రుల ఆశలు, త్యాగాలను గుర్తుంచుకోవాలని, ఓటమిని చూసి నిరాశ చెందకుండా నిరంతర సాధనతో ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు.



పాఠశాలలో ఏర్పడే స్నేహాలు జీవితాంతం నిలుస్తాయని, పరస్పర గౌరవం, సహకారం, ముఖ్యంగా బాలికలను గౌరవించే సంస్కారాన్ని అలవర్చుకోవాలని అన్నారు. విజయం అనేది ఒక్కరోజులో రాదని, ఉన్నత స్థాయికి చేరుకున్న తర్వాత కూడా వినయాన్ని కోల్పోకుండా నిరాడంబరంగా ఉండటమే నిజమైన గొప్పతనమని పేర్కొన్నారు. ఈ పాఠశాల నుంచి భవిష్యత్తులో వైద్యులు, ఇంజినీర్లు, శాస్త్రవేత్తలు, క్రీడాకారులు, పరిపాలనా అధికారులు తయారై రాష్ట్రానికి, దేశానికి సేవ చేయాలని ఆకాంక్షించారు. విద్యార్థులందరికి ఉజ్వల భవిష్యత్తు ఉండాలని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ కిరణ్మయి మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం విద్యాభివృద్ధికి అనేక వినూత్న కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. మధ్యాహ్న భోజన పథకాన్ని బలోపేతం చేస్తూ డైట్ ఛార్జీల పెంపు, విద్యార్థులకు పోషకాహారాన్ని అందించడం వంటి చర్యలు చేపట్టిందన్నారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్ విధానం ద్వారా ప్రీ-ప్రైమరీ నుంచి ఇంటర్మీడియట్ వరకు ఒకే క్యాంపస్‌లో నాణ్యమైన విద్యను అందించేలా ఆధునిక మౌలిక వసతులతో కూడిన పాఠశాలలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విద్యార్థులు తమకు లభిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని కృతజ్ఞతాభావంతో చదువుకోవాలని సూచించారు. విజయం అంటే కేవలం పరీక్షల్లో మంచి మార్కులు సాధించడం మాత్రమే కాదని, ఎంచుకున్న ప్రతి రంగంలో అత్యున్నత స్థాయికి చేరుకోవాలనే లక్ష్యంతో శ్రమించాలని చెప్పారు. ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, నిరంతర కృషితో ప్రతి విద్యార్థి రాష్ట్రానికి, దేశానికి గర్వకారణం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఆర్డీఓ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి నవీన్ కుమార్ రెడ్డి, మంచాల్ తహశీల్దార్, ఆరుట్ల సర్పంచ్ శోభారాణి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గిరిధర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పేదల దరికి ప్రగతి ఫలాలు

**మొదటి పేజీ తరువాయి...**

జిల్లా విద్యాధికారి పి. చంద్రయ్య లతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు మాట్లాడుతూ పాఠశాలలో 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదువుతున్న 150 మంది విద్యార్థులకు విశాఖ చారిటబుల్ ట్రస్ట్ తరపున స్కూల్ బ్యాగులను అందించడం జరుగుతుందని, ఈ క్రమంలో 110 మంది విద్యార్థులకు అందించడం జరిగిందని, మిగిలిన వారికి పంపిణీ చేస్తామని తెలిపారు. పాఠశాలలో విద్యార్థులు క్రింద కూర్చోకుండా విద్యార్థులకు సరిపడా బెంచీలు అందించేందుకు ట్రస్ట్ తరపున చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వ





విద్యాసంస్థలను బలోపేతం చేస్తూ ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని, ప్రతి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించి నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. విశాఖ చారిటబుల్ ట్రస్ట్ తరఫున నీటి సౌకర్యం కల్పించేందుకు బోర్ వెల్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. విద్యార్థులు ఎంచుకున్న రంగంలో రాణించే విధంగా ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని, ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వడ్డించి వారితో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఓటు చోరీకి తావివ్వొద్దు

**ఓటు ప్రతి పౌరుడి ఆయుధం**

**ఎక్సైజ్, సంస్కృతిక మంత్రి జూపల్లి**

**నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఇంచార్జ్ సిద్దేశ్వర్**

**సర్ ప్రక్రియ నమోదులో బిఎల్‌ఏలు బాధ్యతగా నేర్చుకోవాలి**

**వనపర్తి డిసిసి చీఫ్ శివసేన రెడ్డి**



**వనపర్తి, అక్షిత ప్రతినిధి :** రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా నడుస్తున్న సర్ ప్రక్రియలో ప్రతి ఒక్కరి ఓటు నమోదు సజావుగా జరగాలి, ఇతర రాష్ట్రాల్లో దిగిన ఓటు చోర్ తెలంగాణ రాష్ట్రంలో జరగొద్దన్ని రాష్ట్ర ఎక్సైజ్ సంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు హితువు పలికారు. శనివారం వనపర్తి జిల్లా వీపనగండ్ల, పానుగల్, చిన్నంబావి మండల కేంద్రంలోని సర్ ప్రక్రియపై బిఎల్‌ఏ -2 లతో రివ్యూ సమీక్ష సమావేశాన్ని రైతు వేదిక లో ఏర్పాటు చేశారు.ఈ సమావేశానికి రాష్ట్ర ఎక్సైజ్, సంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఇంచార్జ్ సిద్దేశ్వర్, వనపర్తి డిసిసి చీఫ్ శివసేన రెడ్డి లు హాజరయ్యారు. సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ బిజెపి పార్టీ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ఓట్లను తొలగించేందుకు కుట్ర చేస్తూ వెస్ట్ బెంగాల్, బీహార్ ప్రాంతాలలో ఓట్లు చోరీ జరిగాయని పార్లమెంటు లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ యావత్ దేశానికి అంత ప్రజెంటేషన్ ద్వారా తెలియపరిచింది గుర్తు చేశారు. ప్రజాస్వామ్యంలో రాజ్యాంగబద్ధంగా ఉన్న ఓట్లు ప్రతి ఒక్కరు వినియోగిస్తేనే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అట్టడుగు వర్గాల వరకు చేరుతాయని సూచించారు. ఈ సందర్భంగా సర్ ప్రక్రియ కోసం ఏర్పాటు చేసిన పార్లమెంట్ ఇంచార్జ్ సభ్యులు సిద్దేశ్వర్ మాట్లాడుతూ మనిషికి ఓటు లేకపోతే మనగడకు అంతరాయం కలగొచ్చాని , మనిషిగా పుట్టిన ప్రతి వ్యక్తి 18 సంవత్సరాలు నిండిన వారందరూ ఓటు హక్కును వినియోగించుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరికి ఉందని, అందుకు బిఎల్‌ఎ లు బిఎల్ వో లు సంపూర్ణంగా అవగాహన కల్పిస్తూ వారికి ఎన్యూమరేషన్ ఫారాలు పూర్తి చేసేందుకు సహకరించాలన్నారు. అనంతరం వనపర్తి డిసిసి చీఫ్ శివసేన రెడ్డి మాట్లాడుతూ బి ఎల్ వో లు, బి ఎల్ ఏ -2 సమన్వయంతో ముందుకెళ్లి, ఎన్యూమరేషన్ ఫారాలు పూర్తి చేయాలని సూచించారు. సర్ ప్రక్రియ ప్రారంభం అయినప్పటి నుంచి ఇప్పటివరకు నడుస్తున్న డిజిటలైజేషన్ నివేదికను గ్రామాల వారీగా మండల వారీగా పరిశీలించారు. తక్కువ సమయం ఉన్నందున ప్రతి ఒక్కరు త్వరగతిన పూర్తి చేసేందుకు దిశా నిర్దేశం చేశారు. కొన్ని గ్రామాలలో 80 నుంచి 90% డిజిటలైజేషన్ పూర్తి చేసిన బిఎల్‌ఓ లను, బి ఎల్ ఏ -2 లను అభినందించారు. ఈ యొక్క సర్ ప్రక్రియ రివ్యూ సమీక్ష సమావేశంలో ఎమ్మార్వోలు, పంచాయతీ సెక్రటరీలు, బి ఎల్ వోలు, బి ఎల్ ఏ - 2 లు, సర్పంచులు, జిల్లా గ్రంథాలయా చైర్మన్ గోవర్ధన్ సాగర్,కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు తిరుపతయ్య సాయిచరణ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్రహ్మాచారి, కాంగ్రెస్ పార్టీ యూత్ కాంగ్రెస్ నాయకులు పాండు సాగర్, మండల అధ్యక్షులు, పలువురు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టులకు అంతం లేదు

**ప్రజా సమస్యలపై నిత్యం పోరాడేది కమ్యూనిస్టులే**

**బీజేపీని అడ్డుకునేందుకు వామపక్షాలను బలోపేతం చేయాలి**

**సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస్ రావు**

**భూపాలపల్లిలో సిపిఐ రాజకీయ శిక్షణ శిబిరం ప్రారంభం**





**భూపాలపల్లి, అక్షిత న్యూస్ :** అసమానతలు ఉన్నంతకాలం కమ్యూనిస్టులకు అంతం లేదని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. శనివారం భూపాలపల్లి మంజూరు నగర్ లోని ఇల్లందు క్లబ్ లో మోట పలుకుల రమేష్ అధ్యక్షతన భూపాలపల్లి జిల్లా రాజకీయ శిక్షణా తరగతులు ప్రారంభమయ్యాయి. తొలుత శిక్షణా తరగతుల ప్రాంగణంలో సిపిఐ పతాకాన్ని ఎగురవేసిన అనంతరం శిక్షణా తరగతులను తక్కళ్లపల్లి శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాసమస్యలపై అనునిత్యం పోరాడుతున్నది కమ్యూనిస్టులేనని అన్నారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తరువాత మతతత్వ శక్తుల ఆగడాలు పెరిగిపోయాయని, ప్రజాసమస్యలను విస్మరించి కార్పొరేట్ శక్తులకు మోడీ ప్రభుత్వం దేశ సంపదను దోచి పెడుతున్నదని అన్నారు. దేశంలో బిజెపిని అడ్డుకునేందుకు వామపక్షాలను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. బిజెపి ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుంటే ప్రభుత్వానికి తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు.

రాష్ట్రంలో ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇస్తామని, ప్రభుత్వ భూములలో గుడిసెలు వేసుకుని నివసిస్తున్న పేదలకు జీవో 58 ప్రకారం పట్టాలు ఇస్తామని చెప్పి నేడు అమలు చేయడం లేదన్నారు. రాష్ట్రంలో లక్షలాది మంది ఇండ్లు లేని నిరుపేదలు ఉన్నారని అన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 75 ఏండ్లు గడిచినా పేదవాడి జీవితం మార లేదని అన్నారు. పేదలు సిపిఐ ఆధ్వర్యంలో అనేక చోట్ల భూపోరాటాలు నిర్వహించి గుడిసెలు వేసుకుని నివసిస్తున్నారని, వారందరికీ పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కమ్యూనిస్టుల మద్దతు ఉంటేనే ప్రభుత్వాలు మనగలుగుతాయని అన్నారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ మాతంగి రామచందర్, సిపిఐ జిల్లా నాయకులు ఫైళ్ళ శాంతి కుమార్, మామిడాల సమ్మిరెడ్డి,క్యాథరాజు సతీష్, పరమండ్ల రాజయ్య, కొరిమి సుగుణ, పెంట రవి, సోతుకు ప్రవీణ్ కుమార్, నేరెళ్ల జోసెఫ్, వేముల శ్రీకాంత్, కుడుదుల వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల స్వచ్ఛతపై ప్రత్యేక దృష్టి..

**పరిశుభ్రమైన గ్రామ నిర్మాణమే లక్ష్యంగా పనిచేయాలి**

**బోగారం గ్రామ సర్పంచ్ కూనూరు సాయికుమార్ గౌడ్**



**రామన్నపేట అక్షిత ప్రతినిధి:** రామన్నపేట మండలం బోగారం గ్రామంలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో శనివారం బృహత్ శుభ్రత కార్యక్రమం నిర్వహించారు. స్వామి వివేకానంద విగ్రహం వద్ద నుంచి పాత ఊరు వరకు రోడ్డుకు ఇరువైపులా గ్రామపంచాయతీ సిబ్బంది చీపుర్లతో శుభ్రం చేసి చెత్తాచెదారాన్ని తొలగించారు. గ్రామాన్ని పరిశుభ్రంగా, అందంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కూనూరు సాయికుమార్ గౌడ్ మాట్లాడుతూ.. "పరిశుభ్రమైన గ్రామమే ఆరోగ్యకరమైన గ్రామానికి నాంది" అని పేర్కొన్నారు. గ్రామ ప్రజలు పరిశుభ్రతను తమ బాధ్యతగా భావించి గ్రామ అభివృద్ధికి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఐదో వార్డు సభ్యురాలు నేరటి మానస సురేష్ యాదవ్, గ్రామపంచాయతీ కార్యదర్శి అక్కెనపల్లి సుధా, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు

# ఘనంగా గుంతకండ్ల జగదీష్ రెడ్డి జన్మదిన వేడుకలు



**చౌటుప్పల్ /అక్షిత న్యూస్:** ఉమ్మడి నల్గొండ జిల్లా మాజీ మంత్రి , సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి జన్మదిన సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండలం,దండు మల్కాపూర్ ఆందోళమైసమ్మ దేవాలయంలో శనివారం బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు, తెలంగాణ సర్పంచ్ల సంఘం జేఏసీ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు సుర్వి యాదయ్య గౌడ్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో భారత రాష్ట్ర సమితి పార్టీ నుండి మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలని,ఉమ్మడి నల్లగొండ జిల్లాకు గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి మంత్రిగా అయి ఉమ్మడి నల్లగొండ జిల్లాని అభివృద్ధి పథంలో నడిపించాలని శ్రీ ఆందోల్ మైసమ్మ దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించామన్నారు. అనంతరం మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మల్కాపురం గ్రామ శాఖ అధ్యక్షులు వెంకటేష్, ధర్మాజీగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు సింహాద్రి, గుడిమల్కాపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు సిద్ధ గొని శ్రీనివాస్, మండల నాయకులు గుండు లింగన్న గౌడ్,సురివి లింగస్వామి గౌడ్, కత్తుల సురేష్,మధు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి సెంటర్లకు మిషన్ భగీరథ నీటి కులాయి కనెక్షన్లు

**ఐసిడిఎస్ ఇటిక్యాల మండల సూపర్వైజర్ పరమేశ్వరి**





**ఇటిక్యాల అక్షిత న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా మానవపాడు ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ హేమలత ఆదేశాల మేరకు ఇటిక్యాల మండలంలోని పెద్ద దీన్నే గ్రామంలోని అంగన్వాడి సెంటర్ (1) కు మండల సూపర్వైజర్ పరమేశ్వరి మరియు మిషన్ భగీరథ ఏఈ నవీన్ మహీంద్రా జాయింట్ గా వెళ్లి నల్లా కనెక్షన్ ఇవ్వడం జరిగింది. అనంతరం గోపల్ దీన్నే గ్రామంలోని అంగన్వాడి సెంటర్ కు వెళ్లి కుళాయి కనెక్షన్ కోసం పరిశీలించగా అక్కడి ప్రాంగణం ఎత్తుగా ఉన్నందున గ్రామస్తుల సలహా మేరకు కొంత టైం తీసుకుని కనెక్షన్ ఇస్తామని మిషన్ భగీరథ ఏఈ నవీన్ మహేంద్ర చెప్పడం జరిగింది. అంగన్వాడి టీచర్ మార్తమ్మ మరియు తెల్లమ్మ సమక్షంలో నల్లా కనెక్షన్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సర్ సమగ్ర సవరణ సదస్సును జయప్రదం చేయండి

**సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా**



**చౌటుప్పల్/ అక్షిత న్యూస్:** భారత కమ్యూనిస్టు పార్టీ చౌటుప్పల మున్సిపల్, మండల కమిటీల ఆధ్వర్యంలో ఈనెలజూలై 20 సోమవారం న చౌటుప్పల్ లోని పద్మావతి ఫంక్షన్ హాల్ నందు నిర్వహించనున్న సర్ ప్రత్యేక సమగ్ర సవరణ పై జరిగే ప్రాంతీయ సదస్సును విజయవంతం చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎం.డి పాషా పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా చౌటుప్పల్ పార్టీ కార్యాలయంలో మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం సదస్సుకు సంబంధించిన కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎండి పాషా మాట్లాడుతూ. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఎస్ ఐ ఆర్. ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియపై ప్రజల్లో నెలకొన్న సందేహాలు, సమస్యలపై విస్తృత చర్చ జరిపేందుకు ఈ ప్రాంతీయ సదస్సును నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు ఈ సదస్సు ఎంతో కీలకమని పేర్కొన్నారు. ఈ సదస్సుకు సిపిఎం పొలిటి బ్యూరో సభ్యులు బీ వి.రాఘవులు, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు ముఖ్య వ్యక్తులుగా హాజరై ప్రసంగిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ చౌటుప్పల మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్, బత్తుల దాసు, గోపగోని లక్ష్మణ్ గౌడ్, బండారు నరసింహ, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పల్లె మధు కృష్ణ,ఆకుల ధర్మయ్య, తూర్పునూరి మల్లేశం, ఉస్కాగుల శ్రీను, చికూరు ఈ దయ, బొమ్మ కంటి కృష్ణ, సిలువేరు జంగయ్య, మొగుదాల రాములు పాల్గొన్నారు .

## చలో సరూర్ నగర్... యువ సంగ్రామ సదస్సుకు బయలుదేరిన.. ఉప్పల టీమ్ కల్వకుర్తి



**కల్వకుర్తి అక్షిత ప్రతినిధి:** శనివారం నాడు కల్వకుర్తి నియోజకవర్గం,కల్వకుర్తి మండలం,మున్సిపల్ నుండి బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కేటీఆర్ ముఖ్య అధితులు గా సరూర్ నగర్,హైదరాబాద్ వేదికగా యువ సంగ్రామ సదస్సు కు రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉప్పల వెంకటేష్ అన్న ఆధ్వర్యంలో కల్వకుర్తి నిరుద్యోగ యువత సరూర్నగర్ సదస్సుకు బయలుదేరడం జరిగింది.

ఈ కార్యక్రమంలో దారమోనీ గణేష్,సుశీల ఈశ్వరయ్య, కిషోర్ వట్టేపు,భీమయ్య,అనిల్ పరిశరాములు, అజయ్, ప్రభాకర్ ,శేఖర్ గౌడ్, ఖాజా, కృష్ణ, యాకుబ్, కేశవ్ తదితరులు పాల్గొన్నారు.

## వరుణ దేవుడా కరుణించు...

### ట్రినిటీ పాఠశాలలో కప్పల పెళ్లి జరిపించిన విద్యార్థులు



చౌటుప్పల్/ అక్షిత న్యూస్: చౌటుప్పల్ మున్సిపాలిటీ పట్టణం లోని ట్రినిటీ హైస్కూల్లో శనివారం ట్రినిటీ పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో పింక్ డే సెలబ్రేషన్స్, వానలు సమృద్ధిగా కురిసి పంటలు పండాలని కోరుతూ విద్యార్థులు కప్పల పెళ్లిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రినిటీ హైస్కూల్ ప్రిన్సిపాల్ కం డైరెక్టర్ డాక్టర్ ఉజ్జిని మంజుల చిన్నారి విద్యార్థులకు పింక్ కలర్ ఆవశ్యకతను విద్యార్థులకు వివరించారు. చిన్నారి విద్యార్థులు ఇంద్రధనస్సు ఆకారంలో కలర్స్ ను ప్రదర్శించారు. వర్షాలు కురువక కరువు పరిస్థితులు ఉన్నందున విద్యార్థుల చేత కప్పల పెళ్లి నిర్వహింపజేశారు. ఈ కార్యక్రమంలో ట్రినిటీ హై స్కూల్ చైర్మన్ కె వి బి కృష్ణారావు, ఉపాధ్యాయులు స్వప్న, షాను, ఉమారాణి, అనిత, వరలక్ష్మి, మీనాక్షి,మౌనిక,శ్రావణి, అనూష, శోభ తదితరులు పాల్గొన్నారు.

## జల్ సంచయ్ జన భాగీదారి- 3.0లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి



మందమర్రి, అక్షిత ప్రతినిధి: భారత ప్రభుత్వ జలశక్తి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జల్ సంచయ్ జన భాగీదారి--3.0 కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి పౌరుడు బాధ్యతగా పాల్గొనాలని క్యాతన పల్లి మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ పిలుపునిచ్చారు. మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలు, ప్రజాప్రతినిధులు, విద్యాసంస్థలు, వ్యాపార సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, యువత కలిసి వర్షపు నీటి సంరక్షణ, ఇంకుడు గుంతల ఏర్పాటు, నీటి వృథా నివారణ, భూగర్భ జలాల పెంపు, చెరువుల పరిరక్షణ, ప్రతి ఇంటిలో వర్షపు నీటి సంరక్షణ వ్యవస్థల ఏర్పాటుకు ముందుకు రావాలని కోరారు.నీటి ప్రతి బొట్టు అమూల్యమైనదని భవిష్యత్ తరాలకు నీటి భద్రత కల్పించడం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొంటూ, ప్రజల సహకారంతోనే ఈ కార్యక్రమం విజయవంత మవుతుందని, అందరూ స్వచ్ఛందంగా పాల్గొని జల్ సంచయ్ జన భాగీదారి--3.0ను విజయవంతం చేయాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

## ఈ నెల 20వ తేదీన ప్రజావాణి రద్దు

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



అక్షిత బ్యూరో, మంచిర్యాల : ఉట్నూర్ లోని పి.ఎం.ఆర్.సి. సమావేశ మందిరంలో ఈ నెల 20వ తేదీన జిల్లా స్థాయి అధికారులతో ఉమ్మడి జిల్లా మంత్రి, రాష్ట్ర ఆబ్కారీ మద్యనిషేధ, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సమీక్ష సమావేశం నిర్వహించనున్నందున 20వ తేదీ సోమవారం రోజున జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు, దరఖాస్తుదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని తెలిపారు.

# అన్ని కులాల అభ్యున్నతికి కృషి

### ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

మహబూబ్ నగర్ ,అక్షిత న్యూస్: అన్ని కులాల అభ్యున్నతికి కట్టుబడి పనిచేస్తానని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మహబూబ్ నగరంలోని కోయిల్‌కొండ ఎక్స్ రోడ్ వద్ద మున్సిపల్ నిధులు రూ.6.12 కోట్ల వ్యయంతో నిర్మించిన ఆధునిక సదుపాయాలతో కూడిన మాడ్రన్ స్లాటర్ హౌస్ (జంతు వధశాల)ను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నో సంవత్సరాలుగా పట్టణంలో స్లాటర్ హౌస్ లేకపోవడంతో ఈ వృత్తిలో నిమగ్నమైన కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని పేర్కొన్నారు. ఈ సమస్యను దృష్టిలో ఉంచుకుని, స్థానికంగా స్లాటరింగ్ చేసే కార్మికులతో చర్చించి, వారి అవసరాలకు అనుగుణంగా డిజైన్ రూపొందించి ఈ మాడ్రన్ స్లాటర్ హౌస్ నిర్మించామని తెలిపారు. కార్మికులకు సౌకర్యవంతంగా పని చేయడానికి అవసరమైన అన్ని వసతులను కల్పించినట్లు ఆయన చెప్పారు. ఇందులో పార్కింగ్ సదుపాయం, వెటర్నరీ డాక్టర్ సేవలు, విశ్రాంతి గదులు, నిరంతర నీటి





సరఫరా వంటి సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అలాగే శుభ్రతకు ప్రాధాన్యతనిస్తూ, వ్యర్థాల నిర్వహణ కోసం ప్రత్యేక సంప్ (వేస్ట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్) ఏర్పాటు చేసి, అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్ ద్వారా ప్రధాన లైన్‌కు అనుసంధానం చేసినట్లు వివరించారు.

ఈ స్లాటర్ హౌస్ ప్రారంభంతో పట్టణంలోని ఆరెకటిక , ఖురేషీ, వృత్తిదారులు మరియు ఇతరులకు దీర్ఘకాలంగా ఉన్న సమస్యకు పరిష్కారం లభించినట్లు ఆయన పేర్కొన్నారు. ఇకపై నగరానికి చేరువలో ఉన్న మండలాల నుంచి కూడా నేరుగా ఇక్కడికి జంతువులను తీసుకురావడం సులభమవుతుందని తెలిపారు. ఈ జంతు వధశాల నిర్మాణంలో మధ్యలో వచ్చిన ఇబ్బందులను అధిగమించి, అవసరమైన అదనపు నిధులు కేటాయించి పనులను పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చినట్లు చెప్పారు. ఈ సదుపాయాన్ని సంబంధిత వృత్తిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గుమ్మాల మమత , ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, జిల్లా ఒలింపిక్ సంఘం అధ్యక్షులు ఎన్.పీ. వెంకటేష్, హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి.మహేందర్ , కార్పొరేటర్లు ఉమర్ కొత్వాల్, ఫయాజ్, ఫకృద్దీన్, శ్రీలేఖ, రమేష్, ఖమర్, మహబూబ్ నగర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు అజ్మత్ అలి, మున్సిపల్ కమిషనర్ రామాంజులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చిన్నమరూర్ ట్రాన్స్‌ఫార్మర్ నుంచి గుర్తు తెలియని దుండగులు కాపర్ వైర్‌ను చోరీ

### సంఘటన స్థలాన్ని పరిశీలించిన మండల బిజెపి పార్టీ నాయకులు





చిన్నంబావి,అక్షిత న్యూస్: చిన్నంబావి మండల కేంద్రంలోని చిన్నమారూర్ గ్రామ లిఫ్ట్ ఇరిగేషన్ సమీపంలో ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ నుంచి గుర్తు తెలియని దుండగులు కాపర్ వైర్‌ను చోరీ చేసిన ఘటనను చిన్నంబావి మండల బిజెపి పార్టీ మండల అధ్యక్షులు బొగ్గు కురుమయ్య ఆధ్వర్యంలో సందర్శించి పరిశీలించారు. అనంతరం మండల అధ్యక్షుడు బొగ్గు కురుమయ్య మాట్లాడుతూ... చిన్నమారూర్ లిఫ్ట్ ట్రాన్స్‌ఫార్మర్‌ల నుంచి కాపర్ వైర్ చోరీలు రైతులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయని నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. పోలీసులు ప్రత్యేక దృష్టి సారించి నిందితులను త్వరగా గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని బిజెపి పార్టీ తరఫున డిమాండ్ చేశారు. నిందితులను పట్టుకొని ప్రభుత్వం చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఇలాంటి విషయాలు మళ్లీ పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై మరియు అధికారులపై ఉన్నది. కావున ఈ విషయంపై తక్షణమే స్పందించకపోతే బిజెపి పార్టీ ఆధ్వర్యంలోన ఆందోళన కార్యక్రమాలు చేస్తామని ఈ సందర్భంగా బిజెపి పార్టీ చిన్నంబావి మండల అధ్యక్షులు బొగ్గు కురుమయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మండల అధ్యక్షులు బొగ్గు కురుమయ్య, తాలూక కన్వీనర్ మేకల శ్రీనివాస్ యాదవ్, జిల్లా జనరల్ సెక్రటరీ జగ్గారి శ్రీధర్ రెడ్డి, జిల్లా ఓబీసీ జనరల్ సెక్రటరీ మేకల చెన్నయ్య, మండల జనరల్ సెక్రటరీ అనుకలి సంపత్, మండల ఓబీసీ జనరల్ సెక్రటరీ జింకల కిరణ్ కుమార్, బిజెపి పార్టీ సీనియర్ నాయకులు గోపి నాయుడు, దాసరి నారాయణ, శేఖర్ రెడ్డి, లక్ష్మిపల్లి సుధాకర్, తో పాటు బిజెపి పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో ఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు.

## ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలి



చౌటుప్పల్/ అక్షిత న్యూస్: పెండింగ్‌లో ఉన్న సుమారు రూ.10,500 కోట్ల స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేసి విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని భారత విద్యార్థి ఫెడరేషన్ డిమాండ్ చేసింది.ఈ మేరకు ఎస్ఎఫ్ఐ చౌటుప్పల్ మండల కమిటీ ఆధ్వర్యంలో చౌటుప్పల్ మండల పరిధిలోని ప్రైవేట్ కళాశాల యాజమాన్యాలతో శనివారం శ్రీ చైతన్య పారామెడికల్ కళాశాలలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎస్ఎఫ్ఐ చౌటుప్పల్ మండల అధ్యక్షులు దాసరి ప్రకాష్, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి తిగుళ్ళ శ్రీనివాస్ లు పాల్గొని మాట్లాడుతూ., రాష్ట్రంలో వేలాది మంది విద్యార్థులకు ప్రభుత్వం చెల్లించాల్సిన స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఇప్పటికీ విడుదల కాకపోవడం అత్యంత బాధాకరమని అన్నారు. ఈ కారణంగా అనేక ప్రైవేట్ కళాశాలలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని, మరోవైపు విద్యార్థులు సర్టిఫికెట్లు పొందడంలో, ఉన్నత విద్య కొనసాగించడంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు సమయానికి విడుదల చేయకపోవడం వల్ల పేద, మధ్యతరగతి విద్యార్థులపై తీవ్ర భారం పడుతోందన్నారు. ప్రభుత్వం వెంటనే బకాయిలన్నింటినీ విడుదల చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పెండింగ్ నిధులను విడుదల చేయకపోతే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలను మరింత ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ సమావేశంలో పాల్గొన్న ప్రైవేట్ కళాశాల యాజమాన్యాలు పెండింగ్ బకాయిల విడుదల కోసం ఎస్ఎఫ్ఐ చేపట్టే ప్రజాస్వామ్య పోరాటాలకు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని ప్రకటించాయి.ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య పారామెడికల్ ప్రిన్సిపల్ శేఖర్ రెడ్డి , ప్రతిభ ఒకేషనల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శిలువేరు శ్రీనివాస్ ,నలంద డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కట్టెల లింగస్వామి, మాతృశ్రీ డిగ్రీ కళాశాల మహేందర్ రెడ్డి, జేబీఎం ఒకేషనల్ జూనియర్ జంగయ్య, శ్రీ గాయత్రి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఆంజనేయులు, బీఈడీ కళాశాల ప్రిన్సిపల్ రాజశేఖర్, ఎస్ఎఫ్ఐ నాయకులు అరవింద్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# సెకండ్‌హ్యాండ్ మొబైల్ కొనుగోలు సమయంలో ఆధార్‌తో పాటు పూర్తి వివరాలు నమోదు చేయాలి

### దొంగిలించిన మొబైల్ ఫోన్ల కొనుగోలు, విక్రయాలపై కఠిన చర్యలు

### మొబైల్ దొంగల సమాచారమిస్తే ప్రశంసాపత్రంతో సత్కారం

### జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే



**రాజన్న సిరిసిల్ల అక్షిత బ్యూరో:** మొబైల్ షాప్ యజమానులు సెకండ్‌హ్యాండ్ మొబైల్ ఫోన్లు కొనుగోలు లేదా ఎక్స్ఛేంజ్ చేసే సమయంలో విక్రయించే వ్యక్తి యొక్క ఆధార్ కార్డు తో పాటుగా పూర్తి వివరాలు తప్పనిసరిగా తీసుకోవాలని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే మొబైల్ షాప్స్ యజమానులకి సూచించారు.

ఈసందర్భంగా శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా పరిధిలోని పలు మొబైల్ షాప్స్ మరియు రిపేర్ షాప్స్ యజమానులతో సమావేశం నిర్వహించారు.

ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... జిల్లాలో వివిధ సందర్భాల్లో దొంగలించబడిన లేదా పోగొట్టుకున్న మొబైల్ ఫోన్స్ అమ్మడానికి లేదా ఎక్స్ఛేంజ్ చేయడానికి వచ్చిన వారి పట్ల అప్రమత్తంగా వ్యవహరిస్తు వారి యొక్క ఆధార్ కార్డ్ తో పాటుగా పూర్తి వివరాలు సేకరించాలన్నారు.ఎవరైనా అనుమానాస్పదంగా కనిపించినా లేదా దొంగిలించిన మొబైల్ ఫోన్ల విక్రయానికి ప్రయత్నిస్తున్నట్లు అనుమానం వచ్చినా వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని సూచించారు.



మొబైల్ ఫోన్ దొంగలను పట్టించడంలో లేదా వారి ఆచూకీ పోలీసులకు అందించడంలో సహకరించిన మొబైల్ షాప్ యజమానులకు జిల్లా పోలీసుల తరపున ప్రశంసాపత్రం అందజేయడం జరుగుతుందన్నారు.

సెకండ్‌హ్యాండ్ మొబైల్ ఫోన్ కొనుగోలు చేసే సమయంలో సంబంధిత మొబైల్ షాప్ యజమాని నుంచి తప్పనిసరిగా బిల్లు లేదా రసీదు తీసుకోవాలని , తక్కువ ధరకు లభిస్తుందనే ఆశతో దొంగిలించబడిన మొబైల్ ఫోన్లను తెలియక కొనుగోలు చేసి అమాయక ప్రజలు చట్టపరమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, దొంగిలించబడిన మొబైల్ ఫోన్ అని తెలిసి కూడా కొనుగోలు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

మొబైల్ ఫోన్ విక్రయించాలనుకునే వారు సంబంధిత కంపెనీల స్టార్ లలో ఎక్స్ఛేంజ్ లేదా చట్టబద్ధమైన విక్రయ కేంద్రాల ద్వారానే విక్రయించాలని, తెలియని వ్యక్తులకు లేదా అనధికారికంగా కొనుగోలు చేసే షాపులకు విక్రయించవద్దని సూచించారు. ఇటువంటి దొంగిలించబడిన మొబైల్ ఫోన్లు సైబర్ నేరాలకు వినియోగించే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని జిల్లా ఎస్పీ తెలిపారు.

అందరి సహకారంతోనే మొబైల్ ఫోన్స్ రికావరిలో దక్షిణ భారతదేశంలో మొదటి స్థానం,రాష్టంలో వరుసగా మూడవ సంవత్సరం మొదట స్థానంలో నిలవడం జరిగిందని,అందరి సహకారంతోనే నేరాల నియత్రించవచ్చని తెలిపారు.

ఎవరైన మొబైల్ పోగొట్టుకున్న లేదా దొంగిలించబడిన వెంటనే పోర్టల్ నందు బ్లాక్ చేసి, సంభందిత పోలీసు స్టేషన్ లో సమాచారం ఇవ్వాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ఐటి కోర్ ఎస్.ఐ కిరణ్ కుమార్, కానిస్టేబుల్ రాజాతిరుమలేష్, మొబైల్ షాప్స్ యజమానులు పాల్గొన్నారు.

# కానిస్టేబుల్, హోం గార్డుల సమస్యలు తెలుసుకున్న జిల్లా ఎస్పీ

**నిర్మల్, అక్షిత ప్రతినిధి:** శనివారం ఉదయం నిర్మల్ జిల్లా పోలీసు ఆర్మ్‌డ్ రిజర్వ్ (ఏఆర్) హెడ్‌క్వార్టర్స్‌లో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, ఐపీఎస్ ఆధ్వర్యంలో కానిస్టేబుల్ , హోం గార్డుల సమస్యలను తెలుసుకోవడానికి దర్బార్ నిర్వహించారు. అంతకు ముందు వారాంతపు పరేడ్ నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ హోంగార్డులకు, ఏ.ఆర్ కానిస్టేబుల్లతో ముఖాముఖి సమావేశమై వారి విధి నిర్వహణకు సంబంధించిన సమస్యలు, వ్యక్తిగత ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది తమకు ఎదురవుతున్న వివిధ సమస్యలను జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకురాగా, వాటిని సానుభూతితో విన్న ఎస్పీ సంబంధిత అధికారులకు వెంటనే పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.





అనంతరం జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి పోలీసు ఉద్యోగి శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉండాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ బెట్టింగులు,మద్యం, మాదకద్రవ్యాలు వంటి చెడు వ్యసనాలకు బానిసలు కావద్దని సూచించారు. ఎలాంటి వ్యక్తిగత లేదా విధి నిర్వహణ పరమైన ఒత్తిళ్లు ఎదురైనా ఆత్మహత్య వంటి తీవ్ర నిర్ణయాలకు పాల్పడకుండా, ఉన్నతాధికారులతో లేదా సహచరులతో మాట్లాడి సమస్యలకు పరిష్కారం కనుగొనాలని సూచించారు.

అదేవిధంగా కుటుంబ సభ్యులకు తగిన సమయం కేటాయిస్తూ వారి సంక్షేమాన్ని కూడా దృష్టిలో ఉంచుకోవాలని తెలిపారు. ముఖ్యంగా మహిళా హోంగార్డులు, మహిళా పోలీసు సిబ్బంది తమకు ఎదురయ్యే ఏవైనా సమస్యలు ఉంటే నిర్భయంగా అధికారుల దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి జిల్లా పోలీసు శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, ఐపీఎస్ తో పాటు, ఆర్.ఐ లు రామ్ నిరంజన్ రావ్ (అడ్మిన్), శేఖర్, రామకృష్ణ, ఆర్.ఎస్.ఐ లు,పోలీసు సిబ్బంది, హోం గార్డులు పాల్గొన్నారు.

## సర్ ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను పరిశీలించిన అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్



**మహబూబ్ నగర్ ,అక్షిత న్యూస్:** మూసాపేట మండలం పోల్కంపల్లి గ్రామంలో శనివారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ పర్యటించి సర్ ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను పరిశీలించారు. డిజిటలైజేషన్ పనుల పురోగతి, నాణ్యత, ఖచ్చితత్వాన్ని సమీక్షించి, విధుల్లో ఉన్న అధికారులు, సిబ్బందితో మాట్లాడారు. డిజిటలైజేషన్ పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయడంతో పాటు ఖచ్చితత్వం, పారదర్శకత, డేటా సమగ్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఎస్ఐఆర్–2026 కార్యక్రమం, పోలింగ్ కేంద్రాల ఏర్పాట్లు తదితర అంశాలపై వారితో చర్చించారు. తదుపరి మూసాపేట మండలం జానంపేట గ్రామ ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేశారు. తరగతి గదులను సందర్శించి పాఠశాల నిర్వహణ, విద్యార్థుల హాజరు, విద్యా ప్రగతి, పాఠశాల రికార్డుల నిర్వహణ, ప్రభుత్వ విద్యా కార్యక్రమాల అమలును సమీక్షించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు. అనంతరం జానంపేట గ్రామంలో ఎస్ఐఆర్–2026 ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ కేంద్రాన్ని కూడా పరిశీలించారు. డిజిటైజేషన్ పనుల పురోగతిని సమీక్షించిన అదనపు కలెక్టర్, ఎలాంటి పొరపాట్లు లేకుండా డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

## రూ.35 లక్షలతో ఆదర్శ పాఠశాల మరియు జూనియర్ కళాశాలలో సీసీ రోడ్డు, డ్రైనేజీ పనులకు భూమిపూజ

### కుంటాల అభివృద్ధికి ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ విశేష సహకారం

### సర్పంచ్ జక్కుల గజేందర్



**నిర్మల్ అక్షిత బ్యూరో, జూలై 18:** నిర్మల్ జిల్లా కుంటాల మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల మరియు జూనియర్ కళాశాల ప్రాంగణంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఈజీఎస్) నిధుల ద్వారా రూ.35 లక్షల వ్యయంతో చేపట్టనున్న 250 మీటర్ల సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనులకు శనివారం కుంటాల గ్రామ సర్పంచ్ జక్కుల గజేందర్, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ రాజు సంయుక్తంగా భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ జక్కుల గజేందర్ మాట్లాడుతూ, కుంటాల గ్రామపంచాయతీ పరిధిలో మౌలిక వసతుల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ముఖ్యంగా ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్ ప్రత్యేక చొరవతో గ్రామానికి అవసరమైన అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయించి, గ్రామాభివృద్ధికి నిరంతరం సహకరిస్తున్నారని తెలిపారు. గ్రామ ప్రజల అవసరాలకు అనుగుణంగా రోడ్లు, డ్రైనేజీలు, ఇతర మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్న ఎమ్మెల్యేకు గ్రామ ప్రజల తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. అభివృద్ధి కార్యక్రమాలను నాణ్యతతో, నిర్ణీత గడువులో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సహకార సంఘం చైర్మన్ జె. లక్ష్మణ్, బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు దత్తాత్రి, బీజేపీ కిసాన్ మోర్చా అధ్యక్షుడు కళ్యాణి గజేందర్, వీడీసీ సభ్యులు గజ్జారం, ముత్తియం మధోరావు, జి. రమేష్ గౌడ్, సబిడి గజేందర్, పల్లె గజేందర్, శ్రీరామ్ సంతోష్, ఇక్బాల్ ఉద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల డిమాండ్ల సాధనకు ఐక్య ఉద్యమాలు చేయాలి

### ఉద్యమకారుల ఐక్య వేదిక రాష్ట్ర చైర్మెన్ గుడిమల్ల రవి కుమార్



కాశీ బుగ్గ , అక్షిత న్యూస్: తెలంగాణ ఉద్యమకారుల కమిటీ ఆధ్వర్యంలో జరిగిన కీలక సమావేశానికి హాజరైన తెలంగాణ ఉద్యమకారుల ఐక్య వేదిక రాష్ట్ర చైర్మన్ గుడిమల్ల రవి కుమార్ చైర్మన్ ను తెలంగాణ ఉద్యమకారుడు తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట్ర కార్యదర్శి టుంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించారు. ఈ మేరకు అయన మాట్లాడుచూ తెలంగాణ ఉద్యమకారుల డిమాండ్ల సాధనకు తెలంగాణ ఉద్యమకారుల ఐక్య వేదిక తరుపున ఐక్య ఉద్యమాలు చేయాలన్నారు . ఈ కార్యక్రమంలో ఉద్యమకార ఐక్యవేదిక రాష్ట్ర అడహాక్ కమిటీ సభ్యుడు రాంపెల్లి శ్రీనివాస్ చారి , ఎర్రం మనోహర్ రావు , వొడపెల్లి శ్యామ్ కుమార్, బొలిశెట్టి అశోక్ ,చాంద్ పాష , నెల్సన్ , నటరాజ్ ,తదితరులు పాల్గొన్నారు

## బాల శాస్త్రవేత్తలకు ఇన్స్పైర్

మహబూబ్ నగర్ ,అక్షిత న్యూస్: ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాల విద్యార్థుల్లో శాస్త్రీయ వైజ్ఞానిక ఆలోచనలు సృజనాత్మకతను ప్రోత్సహించి వారిని భావి శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దే ప్రధాన లక్ష్యంతో కేంద్ర శాస్త్ర సాంకేతిక శాఖ ఏటా ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే ఇన్స్పైర్ మనక్ పురస్కారాలకు సంబంధించి 2026-27 విద్యా సంవత్సరంలో విద్యార్థుల నుంచి ఆన్లైన్లో నామినేషన్లను ఆహ్వానిస్తుంది. ఈ ప్రక్రియ ఈనెల 15న ప్రారంభమైంది నామినేషన్ల సమర్పణకు గడువు తేదీ సెప్టెంబర్ 15. అన్ని యాజమాన్యాలలో ఉన్నత ప్రాథమికొన్నత పాఠశాలలో 6 నుంచి 12వ తరగతి చదువుతున్న విద్యార్థులు అర్హులు. ప్రతి పాఠశాల నుంచి కనీసం ఐదు ప్రాజెక్టుల ఆలోచనలను విద్యార్థుల నుంచి పంపించాలి. ఈ మేరకు ఆయా పాఠశాలల్లో విద్యార్థుల నుంచి వినూత్న ఆలోచనలను ఆహ్వానించి ఉత్తమ ఆలోచనలను ఎంపిక చేసి పంపించవచ్చు సంబంధిత వెబ్సైట్ ఉఉఉ.అఅఐజూఅఠీఖుఖుఠీం- ఎన్.గ్రఠీజ.అఅ లో వీటిని నమోదు చేయాల్సి ఉంటుంది. ప్రాజెక్టువిద్యార్థుల్లోని వైజ్ఞానిక ప్రతిభను వెలికి తీసినందుకు కేంద్ర శాస్త్ర సాంకేతిక శాఖ నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ సంయుక్తంగా ఏటా అమలు చేసే ఈ పథకానికి ఎంపికైన విద్యార్థులకు రూపాయలు పదివేల చొప్పున ఆర్థిక సాయం వారి ఖాతాల్లో నేరుగా జమవుతుంది. దీంతో విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టులకు జిల్లా రాష్ట్ర జాతీయ స్థాయిలో పోటీలో నిర్వహిస్తారు జాతీయస్థాయిలోనూ అత్యుత్తమమైన 60 ప్రాజెక్టులను ఎంపిక చేస్తారు ఒక్కో పాఠశాల నుంచి ఐదు నామినేషన్లు పంపించాలి. కొత్త వినూత్న సమస్య పరిష్కార ఎగ్జిబిట్లను రూపొందించాలి.

విద్యార్థులను పాఠశాల స్థాయి నుంచి ప్రయోగాల వైపు మళ్ళించి నూతన ఆవిష్కరణల వైపు ప్రోత్సహించాలి అందులో భాగంగానే ఇన్స్పైర్ మనక్ అవార్డులు పొందడానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు . కాబట్టి అన్ని ఉన్నత, ప్రాథమికొన్నత పాఠశాలల నుండి తప్పకుండ 5 ప్రాజెక్ట్ ను అప్లోడ్ చేయాలి. జిల్లాలోని అన్ని పాఠశాలల నుంచి విద్యార్థులను ఆహ్వానిస్తున్నాం రాష్ట్ర జాతీయస్థాయిలో ఎగ్జిబిట్లను ప్రదర్శించే విధంగా సైన్స్ ఉపాధ్యాయులు తీర్చిదిద్దాల్సిన అవసరం ఉంది ఈసారి మరికొన్ని కొత్త ఆలోచనలతో ఎగ్జిబిట్లను రూపొందించే ప్రయత్నం చేయాలి.

# లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరగాలి

### కమీషనర్ ప్రఫుల్ దేశాయ్



కరీంనగర్ అక్షిత బ్యూరో: ప్రభుత్వ మార్గదర్శకాలు, నియమ నిబంధనల ప్రకారమే లబ్ధిదారులను ఎంపిక చేయాలని కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ అధికారులను ఆదేశించారు. కరీంనగర్ నగరపాలక సంస్థ కార్యాలయంలో శనివారం కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ నగరపాలక సంస్థ ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, మరియు హౌజింగ్ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. నగర పరిధిలో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న డబుల్ బెడ్ రూం ఇండ్ల కేటాయింపు, మొదటి విడత ఇందిరమ్మ ఇండ్లు, రెండో విడుత ఇందిరమ్మ ఇండ్ల మంజూరు, ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులు తదితర అంశాలపై అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. అధికారులకు పలు సూచనలు ఆదేశాలు జారీ చేశారు. ఈ సంధర్భంగా కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం డబుల్ బెడ్ రూం ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరగాలన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరించి గతంలో వచ్చిన దరఖాస్తుల ప్రకారం క్షేత్ర స్థాయిలో తనిఖీ (ఎంక్వైరీ) చేసి అర్హులైన లబ్ధిదారులుగా ఎంపిక చేయాలన్నారు. ప్రధానంగా ఎంపిక ప్రక్రియలో ఎలాంటి పైరవీలకు తావు లేకుండ ఎలాంటి లోపాలు, పొరపాట్లు చేయకుండా పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేయాలని ఆదేశించారు. ఈ ప్రక్రియలో ప్రభుత్వ నియమ నిబంధనలను కచ్చితంగా పాటించాలని అధికారులను ఆదేశించారు. ప్రధానంగా వికలాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలకు ప్రాధాన్యత కల్పించాలని సూచించారు. మొదటి విడత ఇందిరమ్మ ఇండ్లలో లబ్ధిదారులుగా ఎంపికై ఇప్పటి వరకు ఇండ్లు నిర్మాణం చేయని వారికి నోటీసులు జారీ చేసి స్పందించని లబ్ధిదారులను తొలగించాలన్నారు. మొదటి విడత మిగిలిన ఇందిరమ్మ ఇండ్లకు ఫీల్డ్ లెవల్ లో ఎంక్వైరీ చేసి అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసి రిపోర్టు అందించాలన్నారు. అంతేకాకుండా రెండో విడుత ఇందిరమ్మ ఇండ్ల కు సంబంధించి ప్రభుత్వం ఇచ్చిన గైడ్ లైన్స్ ప్రకారం క్షేత్ర స్థాయిలో తనిఖీ చేపట్టి అర్హులను గుర్తించే ప్రక్రియను ప్రారంభించాలన్నారు. ప్రజావాణి దరఖాస్తులను పెండింగ్ లేకుండా పరిష్కరించాలన్నారు. సెక్షన్ల వారిగా ప్రజల నుండి వచ్చిన అర్జీలను పరిశీలించి త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. అధికారులు సమన్వయంతో పని చేయాలని సమస్యలు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రభుత్వ పథకాల ఫలాలు నిజమైన పేదలకు అందేలా అధికారులు బాధ్యతాయుతంగా పని చేయాలన్నారు. నిబంధనల ఉల్లంఘనకు తావులేకుండా పారదర్శకతను పాటించాలని ఆదేశించారు.ఈ సమావేశంలో నగరపాలక సంస్థ అదనపు కమీషనర్ ఆయాజ్, డిప్యూటీ కమీషనర్లు ఖాదర్ మొహియుద్దీన్, వేణు మాధవ్, డీఈలు వెంకటేశ్వర్లు, దేవేందర్ రెడ్డి, శ్రీనివాస్, డీసిపి బషీరొద్దీన్, ఏసిపిలు శ్రీధర్, వేణు, ఏఈ సతీష్, భీంవర్ధన్ రెడ్డి, నర్మద, సూపరింటెండెంట్ విజయలక్ష్మీ, సెక్షన్ క్లర్క్ పద్మ తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల నివారణకు

# ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి

### ప్రతి శుక్రవారం 'డ్రై డే--ఫ్రైడే' పాటించాలి
### జ్వరం, విరేచనాలు వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిని ఆశ్రయించాలి: డీఎంహెచ్ఓ



నిర్మల్ అక్షిత బ్యూరో, జూలై 18: వర్షాకాలం నేపథ్యంలో జిల్లాలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి (డీఎంహెచ్ఓ) సూచించారు. ప్రస్తుతం జిల్లాలో ప్రజారోగ్య పరిస్థితి సాధారణంగానే ఉన్నప్పటికీ, డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా వంటి దోమల ద్వారా వ్యాపించే వ్యాధులను అరికట్టేందుకు వైద్యశాఖ అన్ని స్థాయిల్లో ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అవసరమైన మందులు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. దోమల నివారణలో భాగంగా ప్రతి శుక్రవారం నిర్వహిస్తున్న 'డ్రై డే--ఫ్రైడే' కార్యక్రమాన్ని ప్రజలు తప్పనిసరిగా పాటించాలని కోరారు. ఇళ్లలో, కార్యాలయాల్లో, పరిసర ప్రాంతాల్లో నిల్వ ఉన్న నీటిని తొలగించడం ద్వారా దోమల లార్వా పెరగకుండా నిరోధించవచ్చని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు దోమల నివారణ చర్యలను క్రమం తప్పకుండా చేపట్టాలని సూచించారు. జిల్లాలో ఎక్కడైనా అంటువ్యాధులు లేదా అసాధారణ ఆరోగ్య సమస్యలు వెలుగులోకి వచ్చిన వెంటనే ర్యాపిడ్ రెస్పాన్స్ టీమ్ (ఆర్ఆర్టీ) సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షిస్తుందని తెలిపారు. అవసరమైన వైద్య పరీక్షలు, చికిత్సలు, నివారణ చర్యలు చేపట్టి వ్యాధి వ్యాప్తిని నియంత్రించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఎనీమియా (రక్తహీనత) నివారణకు గర్భిణులు, బాలింతలు, బాలికలు, చిన్నారులు ఐరన్ అధికంగా ఉండే పోషకాహారం తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న ఐరన్, ఫోలిక్ యాసిడ్ మాత్రలను క్రమం తప్పకుండా వినియోగించడంతో పాటు ఆరోగ్య కేంద్రాల్లో నిర్వహించే పరీక్షలు చేయించుకోవాలని కోరారు. జాతీయ డీవార్మింగ్ కార్యక్రమంలో భాగంగా పిల్లలకు ఆల్బెండాజోల్ మాత్రలు అందిస్తున్నామని, నులిపురుగుల సమస్య వల్ల పిల్లల్లో పోషకాహార లోపం, రక్తహీనత, ఎదుగుదలలో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉన్నందున తల్లిదండ్రులు తప్పనిసరిగా పిల్లలకు ఈ మాత్రలు వేయించాలని సూచించారు. ప్రజలు మరిగించి చల్లార్చిన లేదా శుద్ధి చేసిన నీటినే తాగాలని, ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, జ్వరం, దగ్గు, జలుబు, విరేచనాలు వంటి లక్షణాలు కనిపించిన వెంటనే సమీప ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి వైద్యులను సంప్రదించాలని డీఎంహెచ్ఓ విజ్ఞప్తి చేశారు. ఆరోగ్యశాఖ సూచనలు పాటిస్తూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇస్తే సీజనల్ వ్యాధులను చాలా వరకు నివారించవచ్చని, ప్రజల ఆరోగ్య రక్షణకు జిల్లా వైద్యశాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని తెలిపారు.

# ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలి

**జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**

**గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని ప్రారంభించనున్న ముఖ్యమంత్రి**

**ప్రోటోకాల్‌కు అనుగుణంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి**

**మినిట్ టు మినిట్ కార్యక్రమ షెడ్యూల్‌ను ఖచ్చితంగా అమలు చేయాలి**

**వాహనాల రాకపోకలకు అంతరాయం లేకుండా పార్కింగ్ ప్రణాళిక రూపొందించాలి**

**అంజనాపురంలో ముఖ్యమంత్రి పర్యటన సభా ప్రాంగణాన్ని హెలిప్యాడ్ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్**



**ఖమ్మం/అక్షిత బ్యూరో :** గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఖమ్మం జిల్లాకు విచ్చేయనున్న నేపథ్యంలో ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు.వైరా నియోజకవర్గం కొణిజెర్ల మండలం అంజనాపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవానికి రాష్ట్ర ముఖ్యమంత్రి విచ్చేయనున్న సందర్భంగా పర్యటన ఏర్పాట్లు సభా ప్రాంగణం హెలిప్యాడ్ పార్కింగ్ ప్రాంతాలు ఇతర ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ శనివారం పరిశీలించి గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ సంబంధిత శాఖల అధికారులకు పలు సూచనలు ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ కార్యక్రమంలో ప్రోటోకాల్‌కు అనుగుణంగా సీటింగ్ ఏర్పాట్లు చేయాలని ప్రతి గ్యాలరీకి స్పష్టమైన గుర్తింపు బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మీడియా ప్రతినిధుల కోసం ప్రత్యేక గ్యాలరీ ఏర్పాటు చేయాలని వీఐపీ పాస్‌లను అవసరానికి మించి జారీ చేయరాదని స్పష్టం చేశారు. సభా వేదికను సుమారు 100 మంది బరువును తట్టుకునే విధంగా నిర్మించాలని అయితే ప్రోటోకాల్ ప్రకారం డయాస్‌పై సీట్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మినిట్ టు మినిట్ కార్యక్రమ షెడ్యూల్ ను ముందుగానే సిద్ధం చేసి ప్రతి శాఖ అదే ప్రకారం బాధ్యతలు నిర్వహించేలా చూడాలని సూచించారు.

ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా పోలీసు శాఖ అత్యంత పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని హెలిప్యాడ్ సభా ప్రాంగణం రాకపోకల మార్గాలు పార్కింగ్ ప్రాంతాల్లో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు. మీడియా అధికారులు వీఐపీలు వీవీఐపీలకు వేర్వేరు ప్రవేశ మార్గాలు ఏర్పాటు చేయాలని సభా ప్రాంగణంలో అవసరమైన బారికేడింగ్‌ను పకడ్బందీగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. వాహనాల రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా ప్రభుత్వ వాహనాలు వీఐపీ వాహనాలు ఇతర వాహనాలకు వేర్వేరుగా పార్కింగ్ ప్రాంతాలు ఏర్పాటు చేయాలని సూచించారు.గోద్రెజ్ సంస్థ తరఫున కార్యక్రమంలో ప్రసంగించే ప్రతినిధి వివరాలను ముందు గానే ఖరారు చేసి సంబంధిత అధికారులకు తెలియజేయాలని కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో ఆడియో వీడియో ఏర్పాట్లలో ఎలాంటి లోపాలు ఉండకూడదని గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ వీడియోతో పాటు ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన వీడియోలను కార్యక్రమంలో ప్రదర్శించే అంశాన్ని రెవెన్యూ డివిజనల్ అధికారి తుది నిర్ణయం తీసుకోవాలని సూచించారు. ప్రారంభోత్సవ సభకు హాజరయ్యేవారందరికీ స్పష్టంగా కనిపించేలా అవసరమైన ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

సభా ప్రాంగణంలో పారిశుద్ధ్య నిర్వహణను జిల్లా పంచాయతీ అధికారి నిరంతరం పర్యవేక్షించాలని ముఖ్యమంత్రి మంత్రులకు అందించే ఆహార నాణ్యతను ఆహార తనిఖీ అధికారి స్వయంగా తనిఖీ చేసి ధృవీకరించాలని ఆదేశించారు. కార్యక్రమానికి అవసరమైన సురక్షిత త్రాగునీటిని ఆర్‌డబ్ల్యూఎస్ కార్యనిర్వాహక ఇంజనీర్ సమృద్ధిగా అందుబాటులో ఉంచాలని సూచించారు.

ప్రోటోకాల్‌కు అనుగుణంగా వైద్యులు పారామెడికల్ సిబ్బంది అత్యవసర వైద్య బృందాలు అంబులెన్స్‌లు అవసరమైన వైద్య పరికరాలు సిద్ధంగా ఉండేలా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

ఈ కార్యక్రమం అంతటా నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని విద్యుత్ అంతరాయం ఏర్పడకుండా తగినంత ఇంధనంతో స్టాండ్‌బై జనరేటర్లను కూడా సిద్ధంగా ఉంచాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు.గోద్రెజ్ అగ్రోవెట్ సంస్థ ప్రతినిధులతో అన్ని శాఖల అధికారులు నిరంతరం సమన్వయం చేసుకుంటూ తమకు అప్పగించిన బాధ్యతలను వ్యక్తిగతంగా పర్యవేక్షించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాస్ పోలీసు అధికారులు ఆర్ అండ్ బి జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ముహమ్మద్ ముజాహిద్ డివైఎస్ఓ సునీల్ రెడ్డి ఫుడ్ సేఫ్టీ అధికారి డీపీఓ రాంబాబు ఉద్యానవన శాఖ అధికారి అనిత జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రామారావు వివిధ శాఖల జిల్లా అధికారులు గోద్రెజ్ అగ్రోవెట్

# కోర్టుల ఆకస్మిక తనిఖీ

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** నల్లగొండ జిల్లా ప్రిన్సిపల్ జడ్జి పి.వసంత్ శనివారం మిర్యాలగూడ కోర్టు సముదాయంలోని కోర్టులను శనివారం తనిఖీ చేశారు. సముదాయంలోని ఐదో అదనపు జిల్లా జడ్జి కోర్టు, సబ్ కోర్టు, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు, ఒకటో, రెండో అదనపు జూనియర్ సివిల్ కోర్టు, వృధాగా ఉన్న జడ్జిల నివాస గృహాలు పరిశీలించారు. కోర్టులకు వచ్చే న్యాయవాదుల, సిబ్బంది, కక్షిదారుల వాహనాల పార్కింగ్ స్థలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గౌరు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కోర్టు భవనాల సముదాయానికి పాత వ్యవసాయ మార్కెట్ యార్డు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. సుమారు 6 ఎకరాలు భవన నిర్మాణాలకు కావాలి 1980లో జూనియర్ సివిల్ జడ్జితో ప్రారంభమైన సముదాయంలో క్రమ క్రమంగా సీనియర్ సివిల్ జడ్జి, ఒకటో, రెండో అదనపు



జూనియర్ సివిల్ జడ్జి కోర్టులు, ఐదో అదనపు జిల్లా జడ్జి కోర్టులు వచ్చాయని ఆయన అన్నారు. భవనాలన్ని 50, 40 సంవత్సరాల క్రితం నిర్మించినవని పేర్కొన్నారు. బార్ డిమాండ్లన్నీ రాష్ట్ర హైకోర్టు, ప్రభుత్వానికి నివేదిస్తామని జిల్లా జడ్జి అన్నారు. కార్యక్రమంలో ఐదో అదనపు జిల్లా జడ్జి కెవి చంద్రశేఖర్ రావు, మిర్యాలగూడ, నల్లగొండ సీనియర్ సివిల్ జడ్జిలు అర్జున్, పురుషోత్తం, ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి పవన్ కుమార్, ఒకటో అదనపు



జూనియర్ సివిల్ జడ్జి లావణ్య రాణి, రెండో అదనపు అరుణ్ తేజ, న్యాయవాదులు వై. చంద్రశేఖర్ రెడ్డి, కొంకా వెంకన్న, రఘురామరావులు పాల్గొన్నారు.

## ప్రతి వర్షపు నీటి బొట్టును కాపాడుకోవాలి

**జిల్లా కలెక్టర్ కె.హరిత**




**ఆసిఫాబాద్, అక్షిత బ్యూరో:** ప్రతి వర్షపు నీటి బొట్టును భూమిలోకి ఇంకించి కాపాడుకోవాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. శనివారం వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా జిల్లా కేంద్రంలోని ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి కార్యాలయ ఆవరణలోని ఖాళీ ప్రదేశంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం. డేవిడ్, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు, ఆసిఫాబాద్ మున్సిపల్ కమిషనర్ అంజయ్య లతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేశంలోని పలు రాష్ట్రాలు ఎల్ నినో ప్రభావం వల్ల సమృద్ధిగా వర్షాలు కురవకపోవడంతో లోటు వర్షపాతం నమోదు కారణంగా భూమిలోని నీటిమట్టం మరింత క్రిందికి పోవడంతో భవిష్యత్తు తరాల వారు ఇబ్బందులు ఎదుర్కోవలసి ఉంటుందని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రతి వర్షపు నీటి బొట్టును ఇంకుడు గుంతల ద్వారా భూమిలోకి ఇంకించి భూగర్భ జల మట్టాన్ని పెంపొందించాలని తెలిపారు. వర్షాలు సమృద్ధిగా కురవాలంటే ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలని, ఇంకుడు గుంతల నిర్మాణాలు చేపట్టాలని తెలిపారు. వర్షపు నీటిని వృధాగా పోనివ్వకుండా భూమిలోకి ఇంకించడంతో పాటు నీటిని పొదుపుగా వినియోగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ రియాజ్ అలీ, తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 10వ డివిజన్‌లో ఉచిత ఆరోగ్య శిబిరాన్ని ప్రారంభించిన నగర మేయర్ కొలగాని శ్రీనివాస్



**కరీంనగర్ అక్షిత న్యూస్:** నగరంలోని 10వ డివిజన్‌లో స్థానిక కార్పొరేటర్ సొగాని కొమరయ్య ఆధ్వర్యంలో అపోలో హాస్పిటల్ వారి సహకారంతో నిర్వహిస్తున్న ఉచిత ఆరోగ్య శిబిరాన్ని నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ ప్రారంభించారు.

ఈ సందర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రజలు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, ఇటువంటి ఉచిత ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకుని అవసరమైన వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావడంలో ఇటువంటి ఆరోగ్య శిబిరాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు.అనంతరం నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ , డిప్యూటీ మేయర్ వై. సునీల్ రావు ఆరోగ్య పరీక్షలు చేయించుకుని వైద్యుల సూచనలు తెలుసుకున్నారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ వై. సునీల్ రావు, స్థానిక కార్పొరేటర్ సొగాని కొమరయ్య, అపోలో హాస్పిటల్ వైద్యులు, వైద్య సిబ్బంది, ప్రజాప్రతినిధులు, డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

## సర్ ప్రక్రియలో పాల్గొంటూనే ప్రజా సమస్యలు గుర్తించండి

**పెద్దమందడి మండలంలో విస్తృతంగా పర్యటించిన మాజీ మంత్రి**



**వనపర్తి అక్షిత ప్రతినిధి :** సర్ ప్రక్రియలో పాల్గొంటూనే ప్రజా సమస్యలు గుర్తించండని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శనివారం వనపర్తి జిల్లా పెద్దమందడి మండలంలో విస్తృతంగా పర్యటించారు. నియోజక వర్గ వ్యాప్తంగా "సర్"జరుగుతున్న విధానాన్ని పరిశీలిస్తూ బి.ఆర్.ఎస్ శ్రేణులతో కలసి పెద్దమందడి మండలంలో విస్తృతంగా పర్యటించారు. చిలుకటోనీపల్లి, బలీదుపల్లి, వెల్ టూరు, మదిగట్ల, మోజర్ల, చిన్న మందడి, పెద్ద మందడి, జగత్పల్లి గ్రామాలలో ఓటర్ జాబితా సవరణ జరుగుతున్న విధానాన్ని పరిశీలించి బి.ఆర్.ఎస్ శ్రేణులు,బి.ఎల్. ఓలు అర్హులైన ఓటర్స్ తుది జాబితాలో ఉండేవిధంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. నాయకులు కార్యకర్తలు ప్రతిరోజూ సర్ ప్రక్రియలో పాల్గొంటూనే ప్రజా క్షేత్రంలో సమస్యలు గుర్తించి తన దృష్టికి తీసుకురావాలని నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వాకిటి.శ్రీధర్, వెంట జగదీశ్వర్ రెడ్డి, రఘుపతి రెడ్డి,వేణు యాదవ్,కుమార్ యాదవ్, అశోక్, సేనాపతి, పురుషోత్తంరెడ్డి, కురుమూర్తి, శ్రీనివాసులు,మొగిలయ్య,వెంకటన్న,ఆంజనేయులు,నరసింహ, హనుమంత్, బాల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## క్రైస్తవ మైనారిటీలకు స్వయం ఉపాధి పథకాల దరఖాస్తుల గడువు జూలై 31 వరకు పొడిగింపు

**జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి సయ్యద్ అక్బర్ బాషా**




**గద్వాల అక్షిత న్యూస్:** తెలంగాణ క్రైస్తవ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న క్రైస్తవ మైనారిటీ స్వయం ఉపాధి పథకాలకు దరఖాస్తుల సమర్పణ గడువును జూలై 31.2026 వరకు పొడిగించినట్లు జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి సయ్యద్ అక్బర్ పాషా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ పథకాల కింద కుట్టు మిషన్లు, చిరు వ్యాపారాల ఏర్పాటు, ఈ-బైక్‌లు,ఈ-స్కూటీలు, మోటార్ బైక్‌లు పొందేందుకు అర్హులైన క్రైస్తవ మైనారిటీ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు.

పథకాల అర్హతలు, అవసరమైన పత్రాలు, దరఖాస్తు విధానం తదితర వివరాల కోసం జిల్లా మైనారిటీ సంక్షేమ కార్యాలయం,రూమ్ నెం. ఎఫ్-8, ఐడీఓసీ కాంప్లెక్స్, జోగుళాంబ గద్వాల జిల్లా కార్యాలయాన్ని సంప్రదించాలని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి సయ్యద్ అక్బర్ పాషా సూచించారు.

# పేరిణి నాట్యం తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక..

**సంప్రదాయ కళలను కాపాడటం అందరి బాధ్యత..**

**కాళోజీ కళాక్షేత్రాన్ని కళలకు శాశ్వత వేదికగా తీర్చిదిద్దుతున్నాం..**

**ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**



**కాజీపేట్, అక్షిత ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర తెలుగు భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో, నటరాజ కల కృష్ణ నృత్యజ్యోతి అకాడమీ వరంగల్ ఆధ్వర్యంలో హనుమకొండలోని కాళోజీ కళాక్షేత్రంలో గజ్జెల రంజిత్ కుమార్ నిర్వహించిన "పేరిణి నాట్య గురు-శిష్య పరంపర" వేడుకకు ముఖ్య అతిథులుగా హాజరైన వరంగల్ పశ్చిమ



ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పేరిణి నాట్యం వంటి గొప్ప సాంప్రదాయ కళలను సంరక్షించడం చిన్న విషయం కాదన్నారు. ఎంతమంది పాల్గొన్నారన్నది కాకుండా, ఈ కళా సంప్రదాయాన్ని భావితరాలకు చేరవేయాలనే తపన ఉండటం గొప్ప విషయమని కొనియాడారు. పేరిణి నాట్యం కేవలం ఒక నృత్యరూపం మాత్రమే కాదని, యుద్ధానికి వెళ్లే వీరుల్లో ధైర్యం, ఉత్సాహం నింపే అపూర్వమైన వారసత్వ కళారూపమని పేర్కొన్నారు.

కాళోజీ కళాక్షేత్రం రాష్ట్రంలో కళలకు నిలయంగా మారడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన అనంతరం నిలిచిపోయిన కళాక్షేత్ర నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు అవసరమైన నిధులు మంజూరు చేసి, కొద్ది నెలల్లోనే అందుబాటులోకి తీసుకురావడం వల్ల నేడు ఇక్కడ వరుసగా సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు.



ఇలాంటి వేదికల ద్వారా యువతకు మన సంస్కృతి, సంప్రదాయాలు చేరువవుతాయని అన్నారు.

పేరిణి నాట్య గురు-శిష్య పరంపరను కొనసాగిస్తూ ఈ కళను సజీవంగా ఉంచుతున్న గురువులు, కళాకారులు, నిర్వాహకులను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు.

ఈ కార్యక్రమంలో నటరాజ కళ కృష్ణ,పద్మశ్రీ అవార్డ్ గ్రహీత ఉమా మహేశ్వరి,ధరావత్ రాజ్ కుమార్,విజయ రచన,పేరిణి నృత్య గురువులు, నాట్య కళాకారులు పాల్గొన్నారు.

## ఖమ్మంలో అట్టహాసంగా ఈశా గ్రామోత్సవం వేడుకలు



**ఖమ్మం/అక్షిత బ్యూరో :** ఖమ్మంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో 18వ ఈశా గ్రామోత్సవం అట్టహాసంగా జరిగింది. ఈశా ఫౌండేషన్ జూలై 18న నిర్వహించిన ఈ క్రీడా పోటిల్లో 800 పైగా మహిళలు 65 జట్లుగా త్రోబాల్‌లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి జీవీ మాల్స్ ఎండి ఉమా మహేశ్వర్ రావు ముఖ్య అతిధిగా విచ్చేసి ఈశా గ్రామోత్సవం ద్వారా మహిళా సాధికారత సాధ్యమవుతుందని జీవితంలో ఎన్నడూ బంతి పట్టుకోని మహిళలలు కూడా ఇంత ఉత్సాహంగా ఆడడం ఇంత మంది మహిళలతో వేదిక సందడిగా ఉండడం చూస్తే ఎంతో ఆనందంగా ఉంది అని తెలిపారు. పిల్లలూ పెద్దలూ అని తేడా లేకుండా అందరూ ఎంతో ఉత్సాహంగా వేడుకలో పాల్గొన్నారు. పోటిలో పాల్గొన్న 84 సంవత్సరాల నరసమ్మ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. వివిధ సాంస్కృతిక అంశాలతో కోలాహలంగా గ్రామోత్సవం జరిగింది. పోటీలు చూడడానికి విచ్చేసిన ప్రజలు కూడా మ్యూజికల్ చైర్స్ లెమన్ ఉ స్పూన్ గొనె సంచి పరుగు పందెం ఇంకా వివిదమైన సరదా ఆటలు ఉత్సాహంగా ఆడారు. 2004లో సద్గురు ప్రారంభించిన ఈశా గ్రామోత్సవం గ్రామీణ భారతదేశ స్ఫూర్తిని పునరుజ్జీవింప జేయడానికి ఉద్దేశించినది.

ఆంధ్రప్రదేశ్ ఇంకా తెలంగాణలలో 15 జిల్లాలలో ఈ పోటీలు నిర్వహించబడతాయి. జూలై 18 నుంచి సెప్టెంబర్ 6 వరకు వరకు క్లస్టర్(జిల్లా స్థాయి) డివిజనల్(రాష్ట్ర స్థాయి) ఫైనల్ పోటీ - 3 దశల్లో మ్యాచ్‌లు నిర్వహించబడతాయి. ప్రతీ స్థాయిలో మొదటి నాలుగు స్థానాల్లో నిలిచిన జట్లకు మెరిట్ సర్టిఫికెట్ మరియు నగదు బహుమానం ఉంటుంది. సద్గురు ఇంకా వేలాది మంది సమక్షంలో ఫైనల్ ఈవెంట్ ఈ ఏడాది సెప్టెంబర్ 6న ఈశా యోగా సెంటర్, కోయంబత్తూరులోని ఆదియోగి వద్ద జరగనుంది. విజేత జట్లకు ఈశా రిజువినేషన్ ట్రోఫీ ఇంకా నగదు బహుమతులు - వాలీబాల్ (పురుషులు): రూ. 5 లక్షలు, త్రోబాల్ (మహిళలు): రూ. 5 లక్షలు. మొత్తంగా కోటి రూపాయలకు పైగా నగదు బహుమతులు ఉంటాయి.

## మహిళల అభ్యున్నతే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**రైజ్ హర్--2026 మహిళా సాధికారత సదస్సులో పాల్గొన్న వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య.**



**కాజీపేట్, అక్షిత ప్రతినిధి :** మహిళల సాధికారత, ఆర్థిక స్వావలంబనకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. హైదరాబాద్, రెడ్ హిల్స్ లో తెలంగాణ ఎస్సీ,ఎస్టీ ఇండస్ట్రియల్ చాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన రైజ్ హర్--26 మహిళా సాధికారత సదస్సు కార్యక్రమానికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సమావేశంలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ, మహిళల సంక్షేమం, సాధికారత, ఆర్థిక స్వావలంబనకు తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. మహిళలు ఎల్లప్పుడూ పాజిటివ్ ఎనర్జీతో ముందుకు సాగాలని, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ "పే బ్యాక్ టూ సొసైటీని ప్రతి ఒక్కరిని అలవర్చుకోవాలని సూచించారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను పరిరక్షిస్తూ జాతీయ గౌరవాన్ని పెంపొందించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించి అన్ని రంగాల్లో సమాన అవకాశాలు అందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సెల్ఫ్ హెల్ప్ గ్రూపులను మరింత బలోపేతం చేస్తూ మహిళల్లో పొదుపు, స్వయం ఉపాధి, పారిశ్రామికాభివృద్ధిని ప్రోత్సహిస్తోందని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరు జీవితాంతం నిత్య విద్యార్థులుగా నేర్చుకుంటూ ముందుకు సాగాలని, ముఖ్యంగా ఎస్సీ మహిళలు విద్య, ఉద్యోగం, వ్యాపారం, నాయకత్వ రంగాల్లో మరింత ముందుకు వచ్చి సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ చైర్‌పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి, ఇండస్ట్రియల్ కామర్స్ డిపార్ట్మెంట్ అడిషనల్ డైరెక్టర్ శ్రీనివాస్ నాయక్, బ్యాంకు లీడ్ డిస్టిక్ మేనేజర్ మూర్తి,వి హబ్ డైరెక్టర్ జావేద్ అక్తర్ షేక్ , ప్రెసిడెంట్ నల్ల బాబు తదితరులు పాల్గొన్నారు.